మన బలగం

సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

30-03-2025 ఆదివారం పేజీలు 4 www.manabalagam.com




# విశ్వావసుకు స్వాగతం

తెలుగువారి కొత్త సంవత్సరం

నేడు ఉగాది పర్వదినం

పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లు

..3 లో



# మయన్మార్ లో మృత్యుఘోష

వరుస భూకంపాలతో విలయం

భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు

ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య

ముమ్మరంగా సహాయక చర్యలు

భారత్ సాయం అందచేత

ఆపరేషన్ బ్రహ్మగా నామకరణం

**న్యూఢిల్లీ, మార్చి29:** మయన్మార్ , థాయ్ లాండ్ లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్ లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్ లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు

మిగతా 2 లో



# హైదరాబాద్ లో లింక్ రోడ్ల నిర్మాణం

## ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు

- భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 29 :** హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్ రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యను చంపి భర్త ఆత్మహత్య

మల్యాల, మార్చి 29 (మన బలగం): అనుమానం పెనుభూతమై పచ్చని సంసారంలో కల్లోలం సృష్టించింది. భార్యపై అనుమానంతో రోకలి బండతో ఆమెను హత్యచేసిన భర్త, ఆపై అతనూ ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఏ.నరేశ్ కుమార్ కేసుకు సంబంధించిన వివరాలు శనివారం వెల్లడించారు. లంబడి పల్లి గ్రామానికి చెందిన సాధుల రాజవ్వ మరియు సాదుల దుర్గయ్య అనే వారు బేడ బుడగ జంగం కులానికి సంబంధించిన వారు. వీరికి 30 సంవత్సరాల క్రితం వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. సాధువుల దుర్గయ్య వివిధ రాష్ట్రాల్లో భిక్షాటన చేసి రెండు మూడు నెలలకు ఒకసారి ఇంటికి వచ్చేవాడు. తన భార్య సాధువుపై అనుమానంతో ఆమెను బాధపెడుతూ ఉండేవాడు. అందులో భాగంగా ఒకటి రెండుసార్లు పెద్ద మనుషుల మధ్య పంచాయితీలు జరిగాయి. అయినా దుర్గయ్య ప్రవర్తనలో మార్పు లేదు. తన భార్యను చంపాలన్న ఉద్దేశంతో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంట్లో ఉన్న రోకలి బండతో తన భార్య రాజవ్వ తలపై బలంగా కొట్టాడు. రాజవ్వతలకు బలమైన గాయమైంది. సంఘటన స్థలం నుంచి దుర్గయ్య పారిపోయాడు. రాజవ్వను కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో జగిత్యాల సివిల్ హాస్పిటల్‌కు తరలించారు. డాక్టర్ల సూచన మేరకు కరీంనగర్‌లోని ఏషియన్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. శనివారం ఆమెను ఏషియన్ హాస్పిటల్ వారు పంపించేశారు. ఆమెను జగిత్యాల సివిల్ ఆస్పత్రికి తీసుకొస్తుండగా మార్గమధ్యలో చనిపోయింది. రాజుల దుర్గయ్య తన భార్యను కొట్టడం వల్ల చనిపోయిందని బాధతో శుక్రవారం రాత్రి సమయంలో వీరయ్య గుడి దగ్గర ఉన్న జామ చెట్టుకు తన లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

## భూక్యతండలో పౌర హక్కుల దినోత్సవం



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 29 (మన బలగం): రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం భూక్యా తండా గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి తహశీల్దార్ ముక్తార్ పాషా మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పౌరహక్కుల భంగం కలిగిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో వాజిద్, ఆర్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ బాబు, కార్యదర్శి స్రవంతి, మండల నాయకులు శ్రీరామ్, గ్రామస్థులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 29 (మన బలగం): రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్ణపల్లి మండలం బాబాయి చెరువు తండ గ్రామంలో గొర్ బోలీ భాషను 8 షెడ్యూల్లో చేర్చి అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో సిఎం ఎమ్మెల్యే, మంత్రులు, చిత్రపటానికి ఈ రోజు పాలభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ భూక్యా మదన్‌లాల్, మాజీ సర్పంచ్ లక్ష్మీ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సంతోష్ నాయక్, మండల నాయకులు భూక్యా సంతోష్ నాయక్, భూక్యా గాజన్ లాల్ నాయక్, పెద్ద రాజు నాయక్, అజ్మీర గోవింద్ నాయక్, ప్రకాష్ నాయక్, ఎఫ్ఏ రాజు, రామ్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మయన్మార్ లో మృత్యుఘోష

### మొదటి పేజీ తరువాయి

వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్ పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయ న్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడిరచారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడిరచారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్‌లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్ లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్ ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3 తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు– భారత్ లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్ లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్ లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్ , థాయ్ లాండ్ లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్ .. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్ కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు–, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు–అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

# ఉపాధి హామీ కూలీకి మెరుగైన వైద్యం అందించాలి

### బికెయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



కరీంనగర్, మార్చి 29 (మన బలగం): తీవ్ర ఎండతో ఉపాధి హామీ పనులకు వెళ్లి పడిపోయిన సిరిసిల్ల గణపతికి మెరుగైన వైద్యం అందించి వారికి ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని బికెయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం తీవ్ర ఎండతో పడిపోయిన గణపతిని 108లో కరీంనగర్ ప్రభుత్వ అస్పత్రిలో చేర్చగా వారిని పరమార్శించి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామంలో రోజులాగే ఉపాధి హామీ పనికి వెళ్లిన కార్మికులు పని ప్రదేశం గట్టిగా ఉండడం వల్ల ముందు రోజే ఆ ప్రదేశంలో నీటితో తడిపి శుక్రవారం రోజున పనికి వెళ్లగా ఎండ తీవ్రంగా ఉండడం వల్ల నీటితో పని ప్రదేశాన్ని తడిపిన చెట్ల పొదలు ఎంత తీసిన రాకపోయే సరికి ఇంటికి వెళ్లి గడ్డపార తీసుకు రావడానికి వెళ్ళుతుండగా ఎండ ఎక్కువ ఉండడంతో అక్కడే కల్లు తిరిగి పడిపోవడంతో 108 కు ఫోన్ చేయగా అంబులెన్సు వచ్చి కరీంనగర్ ప్రభుత్వ అస్పత్రిలో చేరచారని, ఇప్పటికి సంబంధిత అధికారులు అస్పత్రికి రాలేదని, పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలికి ప్రమాదం జరిగిన ఇప్పటివరకు అధికారులు బాధితున్ని పరమార్శించక పోవడం బాధ్యత రహిత్యమని, ఆ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం అని వేంటనే ఉపాధి హామీ అధికారులు స్పందించి వారికీ మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆడుకోవాలని అన్నారు, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంపిణి చేయాలని, ఎండ ప్రమాదాల నుండి కూలీలకు రక్షణ కల్పించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బ్రాహ్మణపల్లి యుగేందర్ నాయకులు నల్లగొండ శ్రీనివాస్, రాజయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ మృతికి కొవ్వొత్తుల సంతాపం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 29 (మన బలగం): రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కేంద్రంలో మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు జే పౌలు ఆధ్వర్యంలో పాస్టర్‌లు, క్రైస్తవులు, సంఘ కాపరులు, విశ్వాసులు పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణానికి సంతాపం సూచకంగా శనివారం కొవ్వొత్తులతో సమావేశాన్ని నిర్వహించారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని కలిసికట్టుగా ప్రార్ధన చేశారు. భారత రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కుల్లో మత స్వతంత్రపు హక్కును ఇచ్చిందని, క్రైస్తవుల పై దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌లు నతనియేలు, యేసు దాస్, ప్రభు దాస్, సం సొన్, శాంతి ప్రసాద్, ఇస్సాక్, నవీన్, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# పరీక్ష కేంద్రం ఆకస్మిక తనిఖీ

### క్షేత్ర స్థాయిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చ్ 29 మన బలగం : సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. రాజన్న సిరిసిల్ల జిల్లాలో SSC పబ్లిక్ పరీక్షలు శనివారం రోజున ఏవిధమైన సమస్యలు లేకుండా ప్రశాంతంగా జరిగినవి. జిల్లా నందు (35) పరీక్షా కేంద్రాలలో (6767) మంది విద్యార్థులకు గాను (99.80%) హాజరుశాతంతో (6753) మంది విద్యార్థులు హాజరైనారుమరియు (14) మంది విద్యార్థులు గైర్హాజరుఅయినారు. జిల్లా కలెక్టర్ గారు సిరిసిల్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీత నగర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించినారు.ఆరవ రోజుపరీక్ష సజావుగా సాగిందని జిల్లా విద్యాధికారి సిహెచ్ వి ఎస్ జనార్ధన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# అగ్నివీర్ కు లక్ష్మీపూర్ యువకుడి ఎంపిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 29 (మన బలగం): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన యువకుడు వట్టిమల్ల సాయితేజ అగ్నివీర్‌కు ఎంపికయ్యారు. సాధారణ కుటుంబానికి చెందిన వట్టిమల్ల సాయితేజ స్థానికంగానే విద్యను పూర్తి చేశారు. తల్లిదండ్రులు లక్ష్మణ్, రాణి వ్యవసాయ పనులు చేస్తూ కుమారుడిని చదివిపించారు. దీంతో పాటు లక్ష్మణ్ స్కూల్‌కు ఆటో నడిపేవాడు. తల్లిదండ్రుల కష్టాన్ని చేస్తూ పెరిగిన సాయితేజ భారతదేశ సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో సాయితేజ గత రెండేళ్ళుగా కరీంనగర్‌లో ఉంటూ శిక్షణ పొందుతున్నాడు. ఇటీవలే ప్రకటించిన అగ్నివీర్ జనరల్ డ్యూటీ కేటగిరి ఫలితాల్లో ప్రతిభకనబరిచి తన స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు. అగ్నివీర్‌కు ఎంపికైన యువకుడు సాయితేజను గ్రామ యువకులు, పెద్దలు అభినందించారు.

# ఇద్దరు పిల్లల సహా తల్లి అదృశ్యం



మల్యాల, మార్చి 29 (మన బలగం): మల్యాల మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన దొనకొండ మమత తన తొమ్మిదిదేళ్ల కూతురు శరద్విత, ఏడేళ్ల కొడుకు శ్రేయన్స్‌తో కలిసి తల్లి గారి ఇల్లు అయినా గోపాలరావుపేట గ్రామానికి వెళ్లి వస్తానని చెప్పి తన అత్త దొనకొండ లచ్చినర్సవ్వకు చెప్పి వెళ్ళింది. తన తల్లి అయిన దాసరి కనకమ్మకు ఫోన్ చేసి దొనకొండ మమత గురించి అడగగా ఇంటికి రాలేదని చెప్పింది. చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం మమత అత్త అయిన దొనకొండ లచ్చినర్సవ్వ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.






# ముందస్తు ఉగాది సంబరాలు

బుగ్గారం / మార్చి 29 (మన బలగం) మండల కేంద్రంలోని కళ్యాణి స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎండి అబ్దుల్ రహమాన్ ప్రిన్సిపాల్ బిసగోని రవి మాట్లాడుతూ ఉగాది రోజున తెలుగు నూతన ★విశ్వవసు★సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉగాది రోజున ప్రతి ఒక్కరు షడ్రుచులతో పచ్చడిని తయారుచేసి రకరకాల పిండి పదార్థాలతో కుటుంబ సమేతంగా నూతన పంచాంగ శ్రావణిని ఆచరిస్తూ జరుపుకోటం ఉగాది పండుగ ప్రత్యేకత అని పిల్లలకు ఉగాది గొప్పదనం గురించి తెలవాలని ఉద్దేశంతో పాఠశాలలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా పిల్లలకు ప్రత్యేకంగా పచ్చడిలో కలిపే షడ్రుచులు తీపి, పులుపు, ఉప్పు, చేదు,కారం,వగరు వంటి ఆరు రుచులను కలిపి ఉగాది పచ్చడిని తయారుచేసి పిల్లలకు అందించడం జరిగింది...పచ్చడిలో కలిపే తీపి ఆనందానికి సంకేతం,ఉప్పు జీవితంలో ఉత్సాహం రుచికి సంకేతం,చేదు బాధను కలిగించే అనుభవాలకు సంకేతం, పులుపు నేర్పుగా వ్యవహరించవలసిన పరిస్తితులకు సంకేతం,కారం సహనం కోల్పోయినట్టు చేసే పరిస్థితులకు సంకేతం అని జీవితంలో కష్టసుఖాలకు ఓర్చుకొని ఒక సంకల్పంతో ముందుకు వెళ్లాలని ఈ ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు.**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 29 మన బలగం : రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు నిర్వహించారు.విద్యార్థులు అన్ని రుచులతో ఉగాది పచ్చడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయులు కమటం శేఖర్, లావణ్య, అంగన్వాడి టీచర్ నలిమేటి సుశీల, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# విశ్వావసుకు స్వాగతం

యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచుకోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదలవుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విర్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావ తారి అయిన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదల వుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా



ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చు తగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిషశాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిది మంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతిలోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం.